## మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంత్యక్రియలు



యాడికి, మే 10 (అనంత ప్రభ)

యాడికి మండల కేంద్రంలోని కొండ కింద వీధిలో నివసిస్తున్న చింతా లక్ష్మీదేవి అనే మహిళ అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. మృతురాలికి కొడుకు ఉన్న అందుబాటులో లేకపోవడంతో ఆమె కూతుర్లు యాడికి మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ ని అంత్యక్రియలు చేయడానికి సహాయం కోరగా, ఏ సమయంలోనైనా అంత్యక్రియల కార్యక్రమంలో ఆపద అని పిలవగానే వెంటనే వెళ్లి అంత్యక్రియల కార్యక్రమం పూర్తిచేసే యాడికి మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ సభ్యులు వెను వెంటనే స్పందించి మృతురాలి అంత్యక్రియలను పూర్తి చేయడం జరిగింది. అంత్యక్రియల కార్యక్రమం పూర్తయిన తర్వాత మృతురాలి కూతుర్లు , మనవళ్లు మరియు బంధుమిత్రులు యాడికి మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ వారు చేస్తున్న సేవలు గురించి కొనియాడారు. అంత్యక్రియల కార్యక్రమానికి సహకరించిన సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. యాడికిలో కానీ, చుట్టుపక్కల గ్రామాలలో కానీ రక్తం అవసరమైన వారు, రక్తదానం చేయాలనుకున్నవారు, మరియు అంతక్రియలు చేయడానికి ఇబ్బంది పడుతున్న వారు మా ఫౌండేషన్ ని సంప్రదించవచ్చని ఫౌండేషన్ ప్రెసిడెంట్ బండారు బాలకృష్ణ తెలియజేశారు . ఈ అంత్యక్రియల కార్యక్రమంలో బండారు బాలకృష్ణ, చందగాని ధృవ నారాయణ, ఆలూరు చంద్రశేఖర్ రెడ్డి, మెటికల చెన్నయ్య, సాకరే శంకరప్ప, టి లక్ష్మీ కాంతమ్మ పాల్గొన్నారు

## నేడు పి.హెచ్.ఆర్.సి ఆధ్వర్యంలో ఉచిత గుండె వైద్య శిబిరం



యాడికి, మే 10 (అనంత ప్రభ)

యాడికి మండల కేంద్రంలోని విజన్ హైస్కూల్ లో నేడు పి.హెచ్.ఆర్.సి మరియు విశాలాక్షి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఉచిత గుండె వైద్య శిబిరం సవేరా హాస్పిటల్ అనంతపురం వారి సహకారంతో నిర్వహించనున్నట్లు పి.హెచ్.ఆర్.సి. స్టేట్ జనరల్ సెక్రెటరీ గుండా నారాయణ స్వామి శనివారం తెలిపారు. ఈ అవకాశాన్ని యాడికి మరియు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు, సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

## భారత్ విజయం సాధించాలని బిజెపి నాయకుల పూజలు



యాడికి, మే 10 (అనంత ప్రభ)

భారతదేశ రక్షణ కోసం త్రివిధ దళాలు పాకిస్తాన్తో జరుగుతున్న యుద్ధ పరిస్థితులలో భారత్ విజయం సాధించాలని యాడికి మండల బిజెపి నాయకులు రాష్ట్ర బిజెపి పార్టీ అధ్యక్షురాలు పురందేశ్వరి మరియు జిల్లా అధ్యక్షులు కొనగండ్ల రాజేష్ ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని శ్రీ శివ లక్ష్మీ చెన్నకేశవ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా యాడికి మండల బిజెపి అధ్యక్షుడు వద్ది రాజశేఖర్ మాట్లాడుతూ ప్రపంచానికి భారతదేశం శాంతి సందేశం పంపే దేశం కానీ దేశానికి కీడు చేస్తే మన సైన్యం ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందని, భారత్ పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతలు నెలకొన్న నేపథ్యంలో భారత్ సైన్యానికి ప్రజలకు ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా మోడీ గారి నాయకత్వంలో భారత్ విజయం సాధించాలని, స్వామివారి ఆశీస్సులతో దేశ ప్రజలకు శాంతి చేకూరాలని కోరుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ తిరంపురం లక్ష్మయ్య, బిజెపి జిల్లా ఓబీసీ మోర్చా మురళీకృష్ణ,జిల్లా ఓబీసీ మోర్చా ఎగ్జిక్యూటివ్ నెంబర్ నాగ శేఖర్, మండల ఓబీసీ ప్రధాన కార్యదర్శి కృపాకర్, నరసింహ, రంగం మురళీకృష్ణ, మండల కిషన్ మోక్ష అధ్యక్షులు జగదీష్, చింతా నాగేష్ తదితరులు పాల్గొన్నారు

## అగాపే వృద్ధాశ్రమంలో అన్నదానము



యాడికి, మే 10 (అనంత ప్రభ)

యాడికి మండల పరిధిలోని వేములపాడు గ్రామ సర్పంచ్ మైల ఓంకారమ్మ సాంబశివుడుల మనువరాలు చిన్నారి జస్విక జన్మదినము సందర్భంగా యాడికి లోని కమలపాడు రోడ్డులో గల అగాపే వృద్ధాశ్రమమునందు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వృద్ధాశ్రమంలోని వృద్ధులు చిన్నారి జస్వికను నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని దీవించారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు బత్తుల ప్రసాద్ తో పాటు వేములపాడు గ్రామ సర్పంచ్ మైల సాంబశివుడు మరియు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

## ప్రమాద బాధితునికి ఆర్థిక సహాయం అందిస్తున్న ఎమ్మెల్యే అనుచరులు



కళ్యాణదుర్గం, మే 10 (అనంత ప్రభ)

సామాజిక సేవా కార్యక్రమాలు ఆపదలో ఉన్నవారికి ఆపద్బాంధవుడిగా కళ్యాణదుర్గం నియోజకవర్గ ప్రజలకు అండగా ఉంటున్నాడనేది చాలా సందర్భాల్లో నియోజకవర్గ ప్రజలకు పార్టీలకతీతంగా సేవలందిస్తాడనేది సురేంద్రబాబు నైజం అన్నది నిజం. ఇటీవల మొన్న జరిగిన కుందుర్పి మండల వైఎస్ఆర్సిపి జెడ్పిటిసి రాధాస్వామి రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు అయితే ఆయన ప్రమాదస్థితి తీవ్రంగా ఉండడంతో అనంతపురం నుంచి బెంగళూరు నగరంలోని మణిపాల్ ఆసుపత్రిలో వైద్య చికిత్సలు పొందుతున్నారని ఈ విషయం తెలుసుకున్న కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలి నేను సురేంద్రబాబు పార్టీలకతీతంగా స్పందించారు సంబంధిత డాక్టర్లను చరవాణిలో సంప్రదించి ఆయన ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు మెరుగైన వైద్య చికిత్సలు అందించే విధంగా చూడాలని మానవతా అభిమానంతో బాధితునికి లక్ష రూపాయల ఆర్థిక సహాయం చేశారు ఎమ్మెల్యే సురేంద్రబాబు సూచనల మేరకు కుందుర్పి తెలుగుదేశం నాయకులు బెంగుళూరుకు వెళ్లి ప్రమాద బాధిత రాధాస్వామి కుమారుడు సోమనాథ్ కు లక్ష రూపాయలు అందించారు ఈ కార్యక్రమంలో కుందుర్పి మండల టిడిపి కన్వీనర్ ధనుంజయ బెస్తరపల్లి కరిగానపల్లి తెనగల్లు మాజీ సర్పంచులు రాఘవేంద్ర బాబు చిత్రలింగప్ప చిన్న రాయుడు ఎస్సీ సెల్ నాయకులు ఎట్టి హనుమంతరాయుడు తిప్పేస్వామి శివలింగప్ప తదితరులు పాల్గొన్నారు

## హజ్ యాత్రకు వెళ్తున్న జి నయూమ్ కి శాలువా పూలమాలతో సన్మానించిన కోటేగంటి నబి రసూల్





తాడిపత్రి, మే 10 (అనంత ప్రభ)

అనంతపురం జిల్లా తాడిపత్రి నియోజకవర్గం జి నాగ పేరయ్య (నహీం సార్ పద్మ వాణి హై స్కూల్) ఈరోజు హజ్ యాత్ర కి వెళ్తున్న సందర్భంగా ఆయనకు శాలువా పూలమాలతో సన్మానించడం జరిగినది ఆయన హజ్ యాత్ర వెళ్లి అక్కడ అల్లా దువా అందరికీ ఉండాలని అందరూ సుఖశాంతులతో ఉండాలని కోరుకుంటూ సంతోషంగా తిరిగి రావాలని మనసారా కోరుకుంటూ సమాచార హక్కు చట్టం పరిరక్షణ సంఘం జిల్లా వైస్ ప్రెసిడెంట్ నూర్ భాషా ముస్లిం (దూదేకుల) సేవా సంఘం

గౌరవ అధ్యక్షులు కోటేగంటి నబి రసూల్ , గౌరవ అధ్యక్షులు సంఘం ఫక్రుద్దీన్, ఉపాధ్యక్షులు డీకే హుస్సేన్ పీరా, కార్యవర్గ సభ్యులు హుస్సేన్ పీరా (తాళ్ల పొద్దుటూరు), హుస్సేన్ పీరా (ఆటో), ఫక్రుద్దీన్ (బొందలు దీన్నే), రంగారెడ్డి, రహీం, ఖలీల్ సాబ్ మైనార్టీ నాయకులు నూర్ భాషా ముస్లిం (దూదేకుల) సేవా సంఘం సలహాదారులు మరియు బంధుమిత్రులు పాల్గొన్నారు

## వై.కొత్తపల్లిలో సిపిఐ మహాసభ జెండా ఆవిష్కరణ



ఆత్మకూరు, మే 10 (అనంత ప్రభ)

అనంతపురం జిల్లా ఆత్మకూరు మండలం వై కొత్తపల్లి గ్రామంలో శనివారం రోజున సిపిఐ మహాసభలు నిర్వహించారు. శాఖ మహాసభలకు అధ్యక్షత వెంకటేశులు,శాఖ మహాసభలకు ముఖ్య అతిథులుగా సిపిఐ రాప్తాడు నియోజకవర్గం సహాయ కార్యదర్శి జి .శ్రీకాంత్ హాజరయ్యారు. శ్రీకాంత్ జెండా ఆవిష్కరణ చేసినాడు శ్రీకాంత్ మాట్లాడుతూ ఆత్మకూరు మండలంలో అనేక గ్రామాలలో సమస్యలుపై పోరాడే పార్టీ గా సిపిఐ ఉందని గర్వంగా చెప్పుకుంటున్నము

వై కొత్తపల్లి ఒకటవ శాఖ మహాసభ ఒక పండుగలాగా జరుపుకున్నన్నారు. అంతేకాకుండా మూడు సంవత్సరాల ఒక్కసారి మహాసభలో ప్రజల సమస్యల పైన స్థానిక సమస్యలపై పోరాడుతారు. వై.కొత్తపల్లి లో మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి పనుల పైన రైతుల సమస్యల పైన ఎన్నో పోరాటాలు చేయడం జరిగిందని ఇంకా జరగబోయే రోజుల్లో సమస్యల పైన పోరాడుతామని వారు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ ఆత్మకూరు మండలం కార్యదర్శి నీళ్లపాల రామకృష్ణ, సహాయ కార్యదర్శి బండారు శివ, రైతు సంఘం మండల కార్యదర్శి బి రామాంజనేయులు, నాగన్న ,ఓబులేసు ,గోపాల్, నరసింహం, గంగాధర, శివయ్య, రామన్న, నారాయణమ్మ ,నాగలక్ష్మి ,లక్ష్మి దేవి, నాగమ్మ, నూతన కమిటీ ఎన్నుకున్నరు గౌరవ అధ్యక్షులు నాగన్న శాఖ కార్యదర్శిగా వెంకటేశులు సహాయ కార్యదర్శిగా శివయ్య తదితరులు పాల్గొన్నారు

## అమర జవాన్ మురళి నాయక్ కు పీ హెచ్ ఆర్ సి ఆధ్వర్యంలో ఘన నివాళి



యాడికి, మే 10 (అనంత ప్రభ)

దేశం కోసం ప్రాణాలర్పించిన జవాన్ మురళి నాయక్ కు యాడికి మండల కేంద్రంలోని కోన రోడ్డు సర్కిల్లో ఉన్న పీపుల్స్ హ్యూమన్ రైట్స్ కమిటీ కార్యాలయంలో పీ హెచ్ ఆర్ సి సభ్యులు అమరుడైన జవాన్ మురళి నాయక్ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పీ హెచ్ ఆర్ సి స్టేట్ జనరల్ సెక్రటరీ గుండా నారాయణస్వామి, డిస్టిక్ జాయింట్ సెక్రెటరీ కుండా లక్ష్మీనారాయణ మరియు శివ హరి మాట్లాడుతూ సత్యసాయి జిల్లా గోరంట్ల మండలం కల్లితండాకు చెందిన మురళి నాయక్ 2022లో అగ్ని వీర్ జవాన్ గా చేరి శుక్రవారం తెల్లవారుజామున దేశ రక్షణ కోసం దాయాది దేశం జరిపిన కాల్పుల్లో మురళి మరణించడం బాధాకరమన్నారు. దేశభద్రతలో తన ప్రాణాలను పణంగా పెట్టిన మురళి నాయక్ త్యాగం మన దేశం ఎప్పటికీ మరువలేదని, యావత్ భారత ప్రజానీకం వీర జవాన్ కు సెల్యూట్ కొడుతుందని తెలిపారు. వీర జవాన్ ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబ సభ్యులకు ఆ దేవుడు మనోధైర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సెక్రటరీ లింగము చంద్ర శేఖర్, జిల్లా హెల్త్ వింగ్ ప్రెసిడెంట్ రామిరెడ్డి, తిరంపురం నీలకంఠ, చంద్రమౌళి, శివప్రసాద్, తిరుమలేష్, ఓబులేష్, శివకోటి, ప్రసాద్ పాల్గొన్నారు

## డ్రైనేజీని శుభ్రం చేసిన తెలుగు తమ్ముళ్లు



యాడికి, మే 10 (అనంత ప్రభ )

యాడికి మండల కేంద్రంలోని రాఘవేంద్ర కాలనీలో డ్రైనేజీ వాటర్ చెత్తాచెదారంతో నిండిపోయి కాలనీవాసులకు దుర్వాసన వస్తున్నదని కాలనీ వాసులు టిడిపి నాయకులకు తెలుపగా, వెంటనే స్పందించిన తెలుగు తమ్ముళ్లు కోడూరు నీలకంఠ రెడ్డి, నరసింహ చౌదరి, పల్లా పురుషోత్తము డ్రైనేజీని శుభ్రం చేశారు. దీనితో కాలనీవాసులు తెలుగు తమ్ముళ్లకు కృతజ్ఞతలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు.

## తెదేపా సభ్యత్వ కార్డుల పంపిణీ



కూడేరు, మే 10 (అనంత ప్రభ)

కూడేరు మండలం, స్థానిక మండల కేంద్రంలోని శనివారం రోజున మండల తెదేపా నాయకులు పార్టీ సభ్యత్వ కార్డుల పంపిణీ చేశారు. పార్టీ సభ్యత నమోదు చేసుకున్న వ్యక్తి అకస్మాత్తుగా ప్రమాదానికి గురైతే ప్రమాద బీమా వర్తింప చేస్తుందని వారు అన్నారు కార్యక్రమంలో మండల టీ.డి.పి. నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సింగనమల యువత అమరవీరుడు మురళి నాయక్ కు ఘన నివాళులు



శింగనమల, మే 10 (అనంత ప్రభ)

అనంతపురం ఉమ్మడి జిల్లా పుట్టపర్తి జిల్లాకు చెందిన జవాన్ మురళి నాయక్ వీరమరణానికి నివాళులర్పించిన సింగనమల యువత

మండల కేంద్రంలో శ్రీ ఆత్మా రాముడు దేవాలయం నుంచి సింగనమల పురవీధుల్లో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు అనంతరం అంబెడ్కర్ విగ్రహం వద్ద కొవ్వొత్తులతో అమరవీరుడు మురళి నాయక్ ఆత్మకు శాంతి కలగాలని మౌనం పాటించారు ఈ సందర్భంగా యువత మాట్లాడుతూ మురళి నాయక్ వీర మరణంతో ప్రతి యువతలోనూ చైతన్యం వచ్చిందని అన్నారు భారత దేశం కు ఆపద వస్తే మా యువత ముందుండి యుద్ధంలో పాల్గొనడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు

ఈ కార్యక్రమంలో సింగనమల యువత నరసింహ పాపారాయుడు మురళి సాయి లక్ష్మణ్ రమేష్ సింగనమల యువత తదితరులు పాల్గొన్నారు

## కేంద్ర ప్రభుత్వం ఆర్డిటి సంస్థకు ఆపివేసిన నిధులను తిరిగి కొనసాగించాలి



శింగనమల, మే 10 (అనంత ప్రభ)

కేంద్ర ప్రభుత్వం ఆర్డిటి సంస్థకు ఆపివేసిన నిధులను తిరిగి కొనసాగించాలని,,ఆర్డిటి చేస్తున్న సేవలను గుర్తించి సిపిఐ ఆధ్వర్యంలో ఆర్డిటి సంస్థ చైర్మన్ మంచో ఫెర్రర్ కలిసి సంఘీభావం తెలుపుతున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జగదీష్ అనంతపురముసీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్ సత్యసాయి జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ , అనంతపురం జిల్లా సహాయ కార్యదర్శి నారాయణస్వామి రైతు సంఘం రాష్ట్ర కార్యనిర్వక కార్యదర్శి కాటమయ్య సిపిఐ నగర కార్యదర్శి శ్రీరాములు,ఏపిరైతుసంఘముజిల్లాఅధ్యక్షులు డి.చిన్నప్పయాదవ్,సీపీఐ నగర సహాయ కార్యదర్శులు రమణయ్య,అల్లిపీరా ఏఐఎస్ఎఫ్ అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయి స్వామి, అనంతపురం టౌన్ బ్యాంక్ డైరెక్టర్ రామాంజనేయులు ఏఐఎస్ఎఫ్ జిల్లా ఆఫీస్ బేరర్స్ వెంకట్ నాయక్ మంజునాథ్ సిపిఐ సింగనమలమండల కార్యదర్శి మధు యాదవ్ తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే అమిలినేని తన ఒక నెల వేతనం 1.75 లక్షల చెక్కును కుటుంబానికి అందజేత



అనంతపురం, మే 10 (అనంత ప్రభ)

భారత ఆర్మీ జవాన్ సత్యసాయి జిల్లా గోరంట్ల మండలం కల్లితాండా వాసి భారతదేశ రక్షణలో అసువులు బాసిన మురళి నాయక్ కుటుంబానికి కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు తన ఒక నెల వేతనం 1.75 లక్షల రూపాయలను ఇచ్చారు... టీడీపీ నాయకుడు దేవినేని ధర్మతేజ అమర జవాన్ మురళి నాయక్ స్వగ్రామం కల్లితాండాలో వారి ఇంటి వద్ద ఆయన చిత్రపటానికి ఘన నివాళి అర్పించి తల్లిదండ్రులను ఓదార్చి వారికి యావత్ దేశం అండగా ఉంటుందని ధైర్యం చెప్పి ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు గారు పంపిన చెక్కును వారికి అందజేశారు..